

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 5 జులై 2025 | 8 పేజీలు

సమరశీల పోరాటాలే లక్ష్యంగా సిపిఐ మహాసభలు

వార్త మెయిన్‌లో

స్వర్ణాంధ్ర 2047 రాష్ట్రాన్ని మొదటిస్థానంలో నిలబెట్టే ప్రణాళిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పీ4 మోడల్ ద్వారా రాష్ట్రాన్ని భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టేలా ప్రణాళికకు రూపకల్పన జరుగుతోందని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక తయారు చేశారని, అందులో భాగంగా జిల్లా స్థాయిలో ఏర్పాటయ్యే కమిటీ చైర్మన్‌గా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను నియమించి వారికి స్పెషల్ ఆఫీసర్, సిబ్బందితో పాటు ఇద్దరు సమాజ సేవలకును

సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర కడప-2047లో భాగంగా స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి? ఆర్థిక ఆదాయం, పరిశ్రమల వివరాలు, వ్యవసాయ పరంగా ఉన్న ఆదాయం, సేవా రంగంలో నియోజకవర్గ శాతం తదితర అంశాలతో వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అయితే జిల్లాలోని మిగతా నియోజకవర్గాలతోపోలిస్తే కడప నియోజకవర్గంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. పర్ క్యాపిటా ఇన్‌కమ్ కడప నియోజకవర్గంలో లక్షా 87 వేలు ఉండగా, పులివెందుల కూడా 3 లక్షలు, కమలాపురం. 2.50 లక్షలు, జమ్మలమడుగు 3 లక్షలతో పాటు మిగతా ప్రాంతాల్లో ఇక్కడి కంటే మెరుగ్గా ఉందన్నారు. ఇందుకు ప్రధాన కారణాలు మన ప్రాంతం చిన్న విస్తీర్ణంలో తక్కువగా ఉండడం, పరిశ్రమలు లేకపోవడం, గత పాలకుల తీరుతో అభివృద్ధి శూన్యం తదితర కారణాలు అనేకం ఉన్నాయన్నారు. సీఎం ఆదేశాల మేరకు కడపను అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించేందుకు, స్వర్ణ కడప సాధనకు కృషి జరుగుతుందని ఆమె వివరించారు.

విశాలాంధ్ర 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు మొట్టమొదటి దినపత్రిక విశాలాంధ్ర 73 సంవత్సరాలుగా శ్రమ జీవుల హక్కుల కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తోంది. సమసమాజ నిర్మాణం కోసం సర్వతోముఖాభివృద్ధి కోసం రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, పేద ప్రజల పక్షాన, వారి హక్కుల సాధనకోసం దిక్సూచిగా నిలుస్తోంది. ఇలాంటి విశాలాంధ్ర మరిన్ని ఎడిషన్లతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ..

చెట్లు నాటండి - ప్రకృతిని కాపాడండి
అడవులకు నిప్పు - సమాజానికి ముప్పు
ఆడబిడ్డ చదువు - ఇంటికి వెలుగు
అక్షర జ్ఞానాన్ని అందిద్దాం - సమాజాన్ని చైతన్య పరుద్దాం

ప్రజాభిమాని - మదనపల్లె

విశాలాంధ్ర 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి
TDP నాయకులు
రాయచోటి

మౌర్య రెడ్డి
TDP యువ నాయకులు
రాయచోటి

మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి
TDP యువ నాయకులు
రాయచోటి

నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ.. అవినీతిపై అక్షరశంఖం మోగిస్తూ.. ప్రజల పక్షాన నిలబడి.. అక్షర పోరాటం చేస్తున్న విశాలాంధ్ర జాతీయ తెలుగు దిన పత్రికకు 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..
పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద శనివారం సందర్భంగా నేడు మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుణ్య కార్యక్రమంలో తన మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ పాల్గొనాలని కోరారు.

పందుల తరలింపు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పందులను ఊరిబయటకు తరలించాలని ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమీషనర్ సి.రవి చంద్రారెడ్డి 25వ తేదిన పందుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించి పందులను తరలించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 254మరియు 2005 మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ మేరకు 26వ తేదిన వైఎంఆర్ కాలనీలోని శ్రీరాములు అనే పందుల యజమాని దాదాపు 25పందులను స్వతహాగా తీసుకువెళ్లడం జరిగిని, అలాగే రామేశ్వరంలోని ఇంకొక పందుల యజమాని దాదాపు 25పందులను స్వతగాహా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా 4వ తేది శుక్రవారం నాడు మోడంపల్లెలోని ఐడియల్ స్కూల్, కొవ్వూరు గ్యారేజ్ నందు దాదాపు 11పందులను రమణయ్య అనే జయమాని పందులను స్వతహాగా తరలించుకోవడం జరిగింది.

ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

విశాలాంధ్ర-కొండాపురం: ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వ సాధారణం అని ముద్దనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి రామాంజల్ రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలో వ్యవసాయ శాఖలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్ళిన శివన్నారాయణ, అంజనమ్మ, కన్నా, కరీముల్, సురేష్ బాబులకు స్థానిక రైతు సేవా కేంద్రం నందు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడికి వెళ్లిన విధుల్లో అంకిత భావంతో ఉంటూ ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలుగుతూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడంలో తేదేపా విఫలం

- వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం సాయంత్రం దొరసానిపల్లెలోని శేగిరెడ్డి కళ్యాణ మండపంలో చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఈఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక తేదేపా ప్రభుత్వం ఎలాంటి హామీలు ప్రజలకు ఇవ్వడం లేదన్నారు. కేవలం పింఛన్లు అందిస్తూ అందులోనూ 5లక్షల మందికి కోత విధించారని, రానున్న రోజుల్లో మరో 5లక్షల మందికి పింఛన్లు కోతకోసేందుకు సర్వేలు నిర్వహిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. తల్లికి వందనం, రైతు భరోసా అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నా రన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హ యాంలో విద్యా వ్యవస్థను ప్రోత్సహించి ఇంగ్లీష్ మీడియాన్ని కూడ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఏడాది పాలనలో ఈ ప్రభు త్వం విఫలం చెందిందని ప్రజలకు పథకా లు అందించడంలో నిర్లక్ష్యం వీటిన్నింటిని వైసీపీ ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి ఒక్కరు సంఘటితంగా ఉండాలని తేదేపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాన్నారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏ డాది పాలనలో పూర్తిగా విఫలం చెందిందన్నా రు. సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రజా వ్యతిరేక పాలనకు ప్రతి ఒక్కరు ప్రజలకు వివరించాలని అన్నారు. ఏదాది పాలనలో తొలి అడుగు కార్యక్రమం చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వానికి మళ్లీ అడుగులు లేకుండా చేయాలని అందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, జడ్పీ వైస్ చైర్మెన్ శారద, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా, రాజుపాళెం మండల నాయకులు వెలవలి నారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొని ప్రసంగించగా పెద్దఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: ఈ నెల 9వ తేదిన జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.మనోహర్ బాబు కోరారు. దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపై వచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు ఎన్నో విరోచిత పోరాటాలు పోరాడి సాధించుకున్న కోడ్లను కొనసాగించాలన్నారు. కావున మండలంలో ఉన్న ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆటో కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, హమాలి, ఉపాధి హామీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీలు అందరూ పాల్గొని ఈ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు పి.వెంకటరమణ, టి.సుబ్బారావు మరియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు పద్మావతి, జ్యోతి, రాణి, తులసీ, ఆదిలక్షుమ్మ, వసంత, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు పి.జయమ్మ, పి.రాధ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సభ అధ్యక్షులుగా బుశెట్టి రాము ప్రమాణం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులుగా బుశెట్టి రామ్మోహన్ శుక్రవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక అమ్మవారి శాలలో ఆర్యవైశ్య కమిటి ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా బుశెట్టి రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కార్యదర్శిగా మరికి నాగేశ్వర రావులతో పాటె కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి పట్టణంలోని ప్రముఖులు, వ్యాపార వర్గాలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రకటన

అన్నమయ్య జిల్లాలోని ఈక్రింద తెలుపబడిన దేవస్థానములను దేవాదాయ చట్టం 30/1987 ప్రకారం పబ్లికేషన్ చేయుటకు సదరు దేవస్థానం వారు అభ్యర్థించియున్నారు.

1. శ్రీ శంభు శివాలయం, ఈడిగపల్లి, అసంతపురం గ్రామం, లక్కిరెడ్డిపల్లి.
2. శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం, దిగువగొట్టివీడు, రామాపురం గ్రామం, చిన్నమండెం మండలం.
3. శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం. కసిరెడ్డిగారి పల్లి గ్రామం. రామాపురం మండలం.
4. శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం, గొల్లపల్లి, H/O హసనాపురం గ్రామం, రామాపురం మండలం.
5. శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం, కర్ణప్పవాండ్ల పల్లె, H/O నల్లగుట్ట పల్లి గ్రామం, రామాపురం మండలం.

పైన కనబరచిన దేవస్థానములను దేవాదాయ శాఖ క్రింద పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరములు ఉన్నయెడల 7 రోజుల లోపు రాయచోటి లోని అన్నమయ్య జిల్లా, దేవాదాయ శాఖ అధికారి, వారికి లిఖితపూర్వకంగా తెలియజేయగలరని శ్రీ సి.శివయ్య, ఇన్‌స్పెక్టరు, దేవాదాయ శాఖ వారు ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

మదనపల్లె పురపాలక సంఘము

ఆర్.ఒ.సి.నెం: 1146/A1/2011 తేది: 02.07.2025

TENDER CUM AUCTION NOTICE

మదనపల్లె పురపాలక సంఘమునకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ నందు క్రింద తెలిపిన ఖాళీగా వున్న షాపు రూములను G.O.MS.No.68 (MA&UD) ది:31.05.2024, నందలి ఆదేశములు ప్రకారము నెలసరి అద్దెపై లీజుకు ఇచ్చుటకు ది: 11.07.2025 తేదిన TENDER CUM AUCTION కార్యక్రమములో భాగంగా టెండరు నిర్వహించబడును. కావున సదరు TENDER CUM AUCTION నందు పాల్గొనదలచిన వారు ది: 09.07.2025 లోగ టెండరు రుసుము రూ. 100/- లను మున్సిపల్ ఖజానాలో చెల్లించి, మదనపల్లె పురపాలక సంఘంచే జారీ చేయబడిన టెండరు షెడ్యూలును ది:10.07.2025 వ తేది సాయంత్రం 3:00 గం॥లు లోగ తీసుకొని, అదే రోజు సాయంత్రం 4:00 గం॥లు లోగా దాఖలు చేయవలెను. ఒకటికన్న ఎక్కువ షాపు రూములు కావలసిన వారు ఒక్కొక్క షాపునకు ఒక్కొక్కటి విడివిడిగా టెండరు దాఖలు చేయవలెను.

వ. సం.	ఏరియా/ కాంప్లెక్స్	ఖాళీగా ఉన్న షాపురూముల నెంబర్లు							
		జనరల్		షెడ్యూల్ కులాలు		షెడ్యూల్ తెగలు		వికలాంగులు	
		దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు
1.	జి.కె.వీధి	-	27,28A,29,29A, 30,34,35,39	-	-	-	-	-	-
2.	ముగ్గురాళ్ళ వంక	30,31	34,37,38,44,45, 51,53,63,64	-	-	-	-	-	56
3.	చిత్తూరు బస్టాండు	10,11 15	18,19,20,24,26 28,29,30	16	22	08	27	9	33
4.	బెంగళూరు బస్టాండు	-	35A,36A,43	-	32,40	-	-	-	-
5.	కో-ఆప్ కాలని	6,8,10	-	5	-	9,11	-	-	-
6.	సుభాష్ రోడ్డు	1	-	-	-	-	-	-	-
7.	కొత్తగా నిర్మించిన చిత్తూరు బస్టాండు	3	-	-	-	-	-	-	-
8.	ఆంధ్రకేసరి విపణి కల్ప	01	08(హోటల్)	-	-	-	-	-	-

షరతులు :

1. దిగువ షాపు రూములు సాల్వెన్సీ రూ.1,00,000/-లు మరియు రూ.50,000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరుపై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడవు) సమర్పించవలెను.
2. మొదటి అంతస్తు షాపు రూములు సాల్వెన్సీ రూ.50,000/-లు మరియు రూ.25,000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరుపై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడవు) సమర్పించవలెను.
3. ఆంధ్రకేసరి విపణి కల్ప కాంప్లెక్స్ లోని 08 (హోటల్)కు సాల్వెన్సీ రూ.10,00,000/- మరియు రూ.5,00,000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరుపై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడవు) సమర్పించవలెను.
4. టెండరు ఫారముపై నెలసరి అద్దెను స్పష్టముగా అంకెలులోను మరియు అక్షరములోను తప్పనిసరిగా వ్రాయవలెను.
5. నెలసరి అద్దెపై ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 18 శాతం GST అధనముగా చెల్లించవలసియుండును.

ఇతర వివరములు, షరతులు కార్యాలయ పనివేళయందు A1 వారిని సంప్రదించవచ్చును.

కమీషనరు,
మదనపల్లె పురపాలక సంఘము

కాలువలను పరిశీలించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్

కాలువను మలేరియా వర్కర్స్‌తో క్లీన్ చేయించారు.

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 4వ డివిజన్ నందు రెండవ వార్డులో పాఠశాల వెనుక వైపు ఉన్న మదూరు పెద్ద కాలువను శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలో పూడిక తీత పనులను మలేరియా వర్కర్స్‌తో క్లీన్ చేయించారు. అదేవిధంగా 4వ డివిజన్‌లోని 33వ వార్డులో మక్కా మసీదు ప్రక్కన ఉన్న పెద్ద

విద్యార్థులకు వైద్య పరీక్షలు ఎంతో అవసరం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలో విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు ఎంతో అవసరమని జిల్లా ప్రోగ్రామ్ అండ్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ రియాజ్ బేగ్ అన్నారు. రాయచోటి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధులను ఆరోగ్యంగా ఉంటూ చదువు పట్ల ధ్యాస పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసీం అక్రమ్, సూపర్వైజర్ నూర్జహాన్, హెల్త్ అసిస్టెంట్లు రవిశంకర్, రామచంద్ర, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, లెక్చరర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జీవనజ్యోతి సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- రామసముద్రం: ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన సద్వినియోగం చేసుకోవాలని సప్తగిరి గ్రామీణ బ్యాంకు మదనపల్లి ప్రాంతీయ మేనేజర్ శంకర ప్రసాద్ తెలిపారు శుక్రవారం భీమా చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన వారికి కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎం రవి, ఫీల్డ్ ఆఫీసర్ గంగాధర్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర- రామసముద్రం: రామసముద్రం 132 కె.వి ఈహెచ్ టీ సబ్‌స్టేషన్ నిర్వహణ కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి 12గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని. విద్యుత్ వినియోగదారులు గమనించాలని మదనపల్లె ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధరం తెలిపారు.

సమాజ భాగస్వామ్యం తోనే డెంగీ నియంత్రణ సాధ్యం

డిఎమ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య

విశాలాంధ్ర- మదనపల్లె : సమాజ భాగస్వామ్యం తోనే డెంగీ నియంత్రణ సాధ్యమౌతుందని డిఎమ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య అన్నారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లోభాగంగా శుక్రవారం డీఎం హెచ్ఓ మదనపల్లె అర్బన్ పరిధిలోని త్యాగరాజవీధి, దొంతివీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వైద్యాధికారులు జిలాన్ ,సాల్మన్ లతో సమీక్ష నిర్వహించారు. అనంతరం డెంగీ వ్యతిరేక మాసోత్సవాల బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎమ్ హెచ్ఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడ్-డ్రైడే పాటించాలని, దోమతెరలు వాడాలని, కిటికీలకు మెష్ కొట్టించుకోవాలని సూచించారు. జ్వరాలు వస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చికిత్స చేయించుకోఅలన్నారు. అలాగే ప్రధాన మంత్రి టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి ఖలీల్, సూపర్వైజర్ మహి, టిబి పర్యవేక్షకులు ప్రభాకర్, డిఈఓ భాస్కర్, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై చర్చించిన చైర్మన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మున్సిపల్ చైర్మన్‌మూలె హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం కమీషనర్ శేషఫణితో భేటీ అయి ప్రజా సమస్యలపై చర్చించారు. పురపాలిక పరంగా వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వీరు మాట్లాడుకున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి వాటిపై చర్చ జరిగింది. కొనసాగుతున్న అభివృద్ధి పనులు మౌలిక వసతుల కల్పనపై చర్చించారు.

రిటైర్డ్ పోస్ట్‌మేన్ కన్నుమూత

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురానికి చెందిన రిటైర్డ్ పోస్ట్మాన్ గాడ గంగయ్య (90) శుక్రవారం ఉదయం 5:30 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు.వార్త తెలిసిన వెంటనే పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ చింతల శివానందరెడ్డి, పట్టణ ప్రముఖులు జెకె, నీళ్ల భాస్కర తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గాడ గంగయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రాష్ట్ర ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం: ఆకేపాటి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి విమర్శించారు. రాయచోటి పట్టణం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శుక్రవారం రీకాలింగ్ బాబు మేనిఫెస్టో పేరుతో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు చెప్పిన పథకాలు ప్రజలకు అందాయా లేదా అడిగే కార్యక్రమంలో మహిళా విభాగం కీలకంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్న పట్టించుకోకుండా, రాష్ట్రంలో మహిళలకు రక్షణ పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిదని ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన వైసిపి మహిళా విభాగం వారికి అండగా నిలవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ ప్రజాసమస్యల పై, ప్రజల పక్షాన ప్రతిపక్ష గళం వినిపించేల మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిల్లో ఉన్న మహిళలందరు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు.

టీబీ వ్యాధిని నివారించవచ్చు

విశాలంధ్ర - బద్వేలు : ప్రాథమిక స్థాయిలో టీబీ వ్యాధిని గుర్తిస్తే చికిత్స ద్వారా చికిత్స ద్వారా నయం చేయవచ్చు భయపడవలసిన అవసరం లేదని తొట్టిగారిపల్లి వైద్యాధికారి జయ వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని తిరువంగలాపురం గ్రామంలో 104కార్యక్రమంలో భాగంగా టీబి ముక్త్ భారత్ అభియాన్, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం గలలో, గళ్ళలో రక్తం పడటం, చాతిలో నొప్పి ఆయాసం, ఆకలి మందగించడం బరువు తగ్గటం తదితర లక్షణాలు ఉంటాయన్నారు. అటువంటి వారికి కేంద్ర ప్రభుత్వం ప్రతినెల నిక్షయ పోషణ యువజన ద్వారా 1000 రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్ కు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ నరసింహ ప్రసాద్ ల్యాబ్ సూపర్వైజర్ బ్రహ్మారెడ్డి సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు సిహెచ్ఓ హర్షిత ఏఎన్ఎంలు వాణిశ్రీ, మహాలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడినవారికి గుర్తింపు ఉంటుంది

మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. శుక్రవారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు కడప నగర నూతన కమిటీ సర్వసభ్య సమావేశం, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల నుండి పుట్టిన పార్టీ అన్నారు, ఉద్యమం నుండి నాయకులు పుడతారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మనమందరం కష్టపడి పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ద్వారా నీతో వెళుతుందని మనం ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం పోరాడాలన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి వ్యతిరేకతో వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, దాసరి శివప్రసాద్, జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, రామ్మోహన్ రెడ్డి, ఐస్ క్రీమ్ రవి, తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తుందని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి టిబెక్ రవి అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వివిధశాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 మోడల్, అలాగే పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి గురించి తదితర అంశాలపై చర్చించారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ ఇప్పటికే వివిధ సమస్యలపై వచ్చిన వినతులకు పరిష్కారమందించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ ఒక చక్కటి వేదిక అన్నారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి: ఆర్టీసీ ఈయూ

విశాలాంధ్ర-పులివెందుల: దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. పదోన్నతలకు వెంటనే అనుమతులు ఇవ్వాలి. విద్యుత్ బస్సులు ఆర్టీసి ద్వారా నిర్వహించాలి. .ఖాళీలను వెంటనే బర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలి, కొత్తబస్సులు వెంటనే కొనాలి. ఉద్యోగబద్రత సర్క్యులర్ 01/2 01/2019 అమలు చేయాలి. ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుల ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలు వెంటనే చెల్లించాలి. .రిటైర్డు ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాడ్యూటీ,లీవ్ ఎన్ క్యాస్ మెంట్లు చెల్లించాలి. పాతపద్ధతుల్లోనే రిఫరల్ ఆసుపత్రులద్వారా వైద్య సౌకర్యాలు అందించాలి. ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ఉద్యోగ బద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కడప రీజినల్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, డిపో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర - బద్వేలు : ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బద్వేల్ ఆర్టీసీ డిపో గేటు శుక్రవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగాఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ అధ్యక్షులు బోస్ బాబు మాట్లాడుతూ, దాదాపు ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పదోన్నతులు అమలు చేయాలని డిమాండ్ చేశారు, అలాగే సంవత్సరానికి దాదాపు 2000 మంది ఆర్టీసీ కార్మికులు రిటైర్మెంట్ అవుతున్న గాని ఉద్యోగాల భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు, డ్రైవర్లు అలాగే కండక్టర్లు మరియు, క్లరికల్ విభాగంలో సుమారు పదివేల మందికి నియామకాలు అనుమతి ఇవ్వాలని ఎండిని కోరి ఉన్నామని వెంటనే వాటిని అమలు పరచాలని తెలియజేశారు, బద్వేల్ డిపోలో తామే అధికారులు మని మిగతా వారిని ఆదన్న గవర్నమెంట్ ఉద్యోగస్తులు కాదన్నట్టు ప్రవర్తించడం జరుగుతుందన్నారు, ఈ విషయం అధికారులు గమనించుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు బోస్ బాబు, డిపో అధ్యక్షులు, కొండయ్య, అడిషనల్ సెక్రెటరీ, పెంచలయ్య, జాయింట్ సెక్రెటరీ, వై జె రెడ్డి,కార్మికులు పాల్గొన్నారు

నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా బద్వేల్ నియోజకవర్గంనకు సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారి,బద్వేల్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ అయిన చంద్రమోహన్ బద్వేల్ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ లీడర్ రితీష్ రెడ్డి ఆధ్వర్యం లో రెవెన్యూ డివిజన్ ఆఫీస్, బద్వేల్ నందు శుక్రవారంఅన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో బద్వేల్ నియోజకవర్గ అబివృద్ధి గురించి రాబోయే సంవత్సరాలలో బద్వేల్ నియోజక వర్గ అభివృద్ధిని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంనకు మున్సిపల్ కమిషనర్, బద్వేల్, నియోజక వర్గంలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు,పశు సంవర్ధక శాఖ అధికారులు,అటవీశాఖ

అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, జలవనరుల శాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పలువురు అధికారులు హాజరయ్యారు.

జిల్లాలో తాగునీటి కొరత రాకూడదు

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్: జిల్లాలో తాగునీటి కొరత రాకూడదని, తాగునీరు కలుషితం అయిందని.. ఏ ఒక్క ఫిర్యాదు అందినా.. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జల్ జీవన్ మిషన్ ద్వారా.. జిల్లాలో అమలవుతున్న శుద్ధ తాగునీటి సరఫరా, పరిశుభ్ర పనుల పురోగతిపై.. జేసీ అదితి సింగ్‌తో కలిసి.. డ్రింకింగ్ వాటర్ శానిటేషన్ మిషన్ కమిటీ సభ్యులైన.. ఆయా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ తాగునీటి సరఫరా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కుళాయి కనెక్షన్లను పూర్తి స్థాయిలో నిర్వహణలోకి వచ్చేలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్‌లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా.. అన్ని గ్రామపంచాయతీల్లో క్లోరినేషన్ సిస్టమ్ ను, ఎఫ్.టి.కె. పనితీరు, నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా తాగునీరు కలుషితం అయినట్లు సమాచారం అందితే... సంబంధిత అధికారులపై శాఖ పరంగా చర్యలు తప్పవని.. హెచ్చరించారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ సిస్టమ్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల పి.డబ్ల్యు.ఎస్, ఎంపీడబ్ల్యుఎస్, డిపి స్కీములు, సీపీడబ్ల్యుఎస్ స్కీముల నిర్వహణను పటిష్టం చేయాలన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ.. మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి కుళాయి వరకూ.. ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో.. సీపీవో హజరతయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ ఏడుకొండలు, పంచాయతీరాజ్, డీఆర్డీఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, భూగర్భజలాలు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర–రైల్వేకోడూరు: కాపు సామాజిక వర్గం ఆరాధ్య నేతగా భావించే కాంగ్రెస్ పార్టీ విజయవాడ తూర్పు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు కృషి చేద్దాం అని రంగా వీరాభిమాని చెన్నంశెట్టి చలపతి(సిసి) పిలుపునిచ్చారు. వంగవీటి మోహన్ రంగా (78)వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం శివాలయం సమీపంలోని శ్రీకృష్ణదేవరాయలు కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుగ్గి శివయ్య, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, గంధంశెట్టి దినకరబాబు, బండారు మల్లిఖార్జున, ముద్దపోలు రామసుబ్బయ్య, శ్రీకారం ప్రకాష్, మస్తాన్ రాయల్, వరికూటి నాగరాజు, రంగా యూత్ నాయకులు చెన్నంశెట్టి చిన్న తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

త్యాగానికి ప్రతీక మొహరం

విశాలాంధ్ర–అట్లూరు: త్యాగానికి ప్రతీక మొహరం పర్వదినం అని బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాథరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం అట్లూరులో మీడియాతో మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ మానవ సేవ త్యాగం వంటి మహత్తరమైన కార్యక్రమాలను గుర్తు చేసేది మొహరం పర్వదినమని కొనియాడారు. బద్వేల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు మొహరం శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో పర్వ దినాన్ని జరుపుకోవాలని ఆయన కోరారు.

జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు నివాళులు

విశాలాంధ్ర–రైల్వేకోడూరు: ప్రముఖ జాతీయ నాయకులు స్వాతంత్ర్య సమర యోధులు జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య రాజనీతిజ్ఞుడు జాతి ప్రగతికి బాటలు వేశారని బిజెపి నాయకులు దేవిరెడ్డి ప్రశాంత్ కొనియాడారు.పింగళి వెంకయ్య 65 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం కోడూరు పార్టీ కార్యాలయంలో వెంకయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ 31 మార్చి 1921లో బెజవాడ గాంధీ నగర్ లో జరిగిన మహసభలో గాంధీజీ సమక్షంలో ఏకగ్రీవంగా కరతాలధ్వనుల మధ్య అజెండా నమూనాను ఆమోదించారన్నారు. 4 జులై 1963 లో తుదిశ్వాస విడిచారని ఆవేదన వ్యక్తం చేశారు.

దళిత గిరిజన జెఎసి సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్: బద్వేలు రెవిన్యూ డివిజన్ పరిధిలోని పోరుమామిళ్ళ, కాశినాయన, బి.కోడూరు, కలసపాడు మండలాలలో ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ దళితుల భూ సమస్యలు, దాడులు, అత్యాచారాల నిరోధక చట్టం అమలు కొరకు దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ జరిగే సమావేశంలో దళిత గిరిజన, బిసి, మైనారిటీ వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని దళిత గిరిజన జేసీ బద్వేలు డివిజన్ అధ్యక్షులు ముత్యాల ప్రసాద్ రావు, (ప్రధాన కార్యదర్శి) గుడిమె బాలస్వామిలు పిలుపునిచ్చారు. శనివారం పోరుమామిళ్ళ అంబేద్కర్ భవనంలో ఉదయం 10గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలితో వెళ్ళి తహశీల్దార్‌కి వినతి పత్రం సమర్పణ చేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

భావితరాల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి భరోసా

- ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర–రైల్వేకోడూరు: భావితరాల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు.మూడవ రోజు పుల్లంపేట మండలంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వివరాలను ముద్రించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కా విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్, సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీనాయుడు, సిపి సౌభాగ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు, కృష్ణమనాయుడు, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఘనాపాటి 'కొణిజేటి' - గురి తప్పని విలుకాడు 'అల్లూరి'

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దశాబ్దాల తరబడి ఆర్థిక శాఖ మంత్రిగా కొణిజేటి రోశయ్య చేసిన సేవలు ఆయనను ఆర్థిక ఘనాపాటిగా నిలిపాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్ శుక్రవారం రోశయ్య జయంతి సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే బ్రిటీష్ తెల్లదొరలను హడలెత్తించిన గురి తప్పని విలుకాడులా చరిత్రకెక్కిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరయోధుడిగా కీర్తి గడించినట్లు అల్లూరి జయంతి సందర్భంగా పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన రోశయ్య దివంగత ముఖ్య మంత్రి వై.యస్. రాజ శేఖర్‌రెడ్డి ప్రభుత్వం, చెన్నారెడ్డి ప్రభుత్వం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి వంటి మరెందరో ముఖ్యమంత్రుల ప్రభుత్వాల్లో కీలకపాత్ర పోషించారని కీర్తించారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అదే విధంగా బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి విల్లు ఎక్కుపెట్టిన విప్లవకారుడు అల్లూరి సీతారామ రాజు అంటూ కీర్తించారు. బ్రిటిష్ తూటాలకు ఎదురొడ్డి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఇలాంటి మహానుభావులను స్మరించుకోవడం ద్వారా మనం ఎంతో ప్రేరణ పొందవచ్చునని వివరించారు. ఇలాంటి చారిత్రక పురుషుల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు.

రెండు కార్లు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర–రామాపురం: కర్నూలు–చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయతీ పరిధిలోనే నర్సరీ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని లక్ష్మీ ప్రసన్న అనే మహిళకు తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి చెందిన స్వామి కారులో కనిగిరి నుంచి రాయవరం వస్తుండగా మార్గ మధ్యంలో రాగానే రామాపురం మండలం నల్లగుట్టపల్లి నర్సరీ సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో మహిళకు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకుని యూనివర్సిటీకి తక్షణమే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతులు లభించేలా చూడాలని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య డిమాండ్ చేశారు. కడప నగర శివార్లలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు మద్దతు తెలియజేసి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కడపలో మాజీ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. 2020లో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఆకాంక్షిస్తూ డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా ఈ యూనివర్సిటీకి శాశ్వత భవనాలు ఉండాలన్న ఉద్దేశ్యంతో పెండ్లిమర్రి మండలం గంగన్నపల్లె వద్ద స్థలాన్ని కేటాయించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ పేరు ఉందని భావిస్తూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అనుమతులు మంజూరు చేయడం లేదన్నారు.ఇక్కడ వర్శిటీకి తాత్కాలిక వీసీ, రిజిస్ట్రార్, లెక్చరర్ లేరన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 138 మంది రిక్రూట్ చేసే జారీ చేసిన జీఓను కోర్టులో వేసి స్టే తీసుకు రావడం దారుణమన్నారు. గత మూడు రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉధృతంగా ఆందోళనలు నిర్వహిస్తున్నా కనీసం వీసీకిగానీ, కూటమి ప్రభుత్వం చీమకుట్టినట్లు లేదన్నారు. రాష్ట్రంలో సగం యూనివర్సిటీలకు వీసీలను నియమించుకోలేని స్థితిలో విద్యాశాఖ ఉన్నారన్నారు. ఇప్పటికైనా వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల తెలియజేస్తున్నట్లు ఆయా అంశాలను ప్రభుత్వం పట్టించుకోక పోయినా, యూనివర్శిటీని రద్దు చేసినా, ఇక్కడినుంచి తరలించినా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు, వైసీపీ యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్య ఘర్షణ.. ఇద్దరికి కత్తిపోట్లు

విశాలాంధ్ర-పీలేరు: టీనేజీ యువతలో పెట్రేగిపోతున్న హింసాత్మక ధోరణులకు అద్దం పట్టే సంఘటన శుక్రవారం సాయంత్రం పీలేరులో జరిగింది. ఇంటర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన స్వల్ప వాగ్వాదం గొడవగా మారి, విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి ఘర్షణ పడడమే కాకుండా బయటి వారు జోక్యం చేసు కోవడంతో ఇద్దరు విద్యార్థులు కత్తిపోట్లకు గురయ్యేంత వరకు వెళ్లింది. పీలేరు పోలీ సుల కథనం మేరకు పట్టణానికి చెందిన హర్షవర్ధన్, సంతోష్, శశిధర్లు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతు న్నారు. కళాశాల లోని తరగతి గదిలో శుక్రవారం మధ్యాహ్నం హర్షవర్ధన్,రిజ్వాన్ అనే మరో విద్యార్థికి కుర్చునే బెంచీ విషయంలో వాగ్వాదం జరిగింది. దీంతో హర్షవర్ధన్, అతని స్నేహితులైన సంతోష్ శశిధర్లతో రిజ్వాన్ గొడవపడ్డాడు. రిజ్వాన్ అంతటితో ఆగకుండా ఈ విషయాన్ని తన అన్న మహ్మద్ అలీ, అతని స్నేహితులకు తెలియజేయడంతో వారు శుక్రవారం సా యంత్రం స్థానిక చెన్నారెడ్డి కాలనీలో హర్షవర్ధన్, సంతోష్ శశిధర్లతో గొడవ పడ్డారు. గొడవలో రిజ్వాన్, అతని అన్న మహమ్మద్ అలీ, సంతోష్ శశిధర్లపై కత్తితో దాడి చేశారు. దీంతో వారిద్దరి వీపులపై గాయాలయ్యాయి. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన విద్యార్థులను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే కత్తి పోట్లు స్వల్పంగా ఉండడంతో వారిద్దరికీ ప్రమాదం తప్పింది. పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ ఈ విషయాన్ని ఇరుపక్షాల విద్యార్థుల తల్లి దండ్రులు, కళాశాల యాజమాన్యానికి తెలి యజేసి విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహిం చారు. గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారు. కేవలం ఇంటర్ చదివే విద్యార్థులు గ్యాంగ్ వార్ దిగడమే కాకుండా కత్తితో దాడి చేసుకున్నారన్న విషయం పీలేరులో చర్చనీయాంశం అయ్యింది.

యూనివర్సిటీపై కపట ప్రేమ మానుకోవాలి

- వైసీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు: వైఎస్ఆర్ అండ్ ఆర్కిటెక్ యూనివర్సిటీపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ మానుకోవాలని వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన గ్లోబల్ ఇంజినీరింగ్ కాలేజ్ పరిధిలో గల వైయస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీని ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వైయస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీలో 500 మంది విద్యార్థులతో 13 డిపార్ట్మెంట్లు ఉన్నవని అయితే ఆర్కిటెక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినదని, విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దని ఆయనకు హితవు పలికారు. 2020, 21, 22 విద్యా సంవత్సరానికి సంబంధించిన సి ఓ ఏ కౌన్సిల్ అఫ్ ఆర్కిటెక్ పరిమిషన్ ఇవ్వవలసి ఉండని, పది రోజుల్లో విద్యా సంవత్సరం పూర్తి అవుతున్న ఇంకా పర్మిషన్ లేకపోవడం పై విద్యార్థులు ఆందోళనకు గురవుతుంటే యూనివర్సిటీ అధికారులు, ఉన్నత అధికారులు అదిగో ఇదిగో అంటూ మోసం చేస్తూనే ఉన్నారని ఇది సరైన పద్ధతి కాదని అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. పైగా ప్రభుత్వం యూనివర్సిటీ బిల్డింగులకు రెంటు కడుతుంటే వైస్ ఛాన్సర్ కాంట్రాక్టర్ కి మధ్య విభేదాల కారణంగా విద్యార్థులను ఇబ్బంది పెడుతూ హాస్టల్ లేకుండా వికెట్ చేయమని ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా చేయడం దారుణమని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థితో కాషన్ డిపాజిట్ కింద 12 వేల రూపాయలు కట్టించుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా వ్యవహరించడం సరైనటువంటి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఇక్కడ అధ్యాపకులు కూడా మే నెల 21 వచ్చేది వరకు వారి బోధిత సమయం పూర్తయి రెన్యువల్ లేని కారణంగా అధ్యాపకులు బోధించకుండా ఉన్నారని తెలిపారు ఇలాంటి సందర్భంలో ఐదవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ వర్క్ పరీక్షలకు ఎలా వెళ్లారని ఆయన అధికారులను ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులను చెప్పి ఇంటికి పంపించడం జరిగిందన్నారు, మరి కొంతమంది విద్యార్థులను ఫీల్డ్ వర్క్ అని పంపించేశారని ఉన్న విద్యార్థులకు బోధనను బోధించకుండా వ్యవహరిస్తున్నారని ఆయన తెలియజేశారు, పైగా ఆర్ట్ అండ్ డిజైన్ (ఏడి) ఏప్రిల్ లో ఇవ్వవలసిన సెట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆలస్యం చేస్తూ ఉన్నారని, వైయస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీ పై అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని లోతుగా సమగ్ర విచారణ చేపట్టాలని, ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఎర్ర సాని నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు, రెడ్డి శేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విల్ట్‌పై వ్యవసాయ అధికారులను నిలదీసిన ఎంపీటీసీలు

- రైతులపై ఇంత చిన్నచూపు ఎందుకు..

విశాలాంధ్ర-మదనపల్లి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులపై ఎంపీటీసీలు ఖదీర్ రాజగోపాల్ మండిపడ్డారు. గుర్రంకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ అధ్యక్షతన నిర్వహించారు ఇందులో భాగంగా ఉన్నత అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పనితీరుపై నిలదీశారు ఎంపీటీసీలు మాట్లాడుతూ మండలంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల భూమిలో విల్ట్ వ్యాధి నివారణకు అందిస్తున్న ట్రైకోడెర్మా విరిడి మందులు అందించడంలో నిర్లక్ష్యం చేశారని మండలంలో చాలా రైతులు నష్టపోయారని విల్ట్ రోగాన్ని నివారించకోకుండా రైతులు ఇబ్బంది పడ్డారని వీటికి కారణం గుర్రంకొండ వ్యవసాయ అధికారులేనని

తెలిపారు ప్రస్తుతం మార్కెట్లో టమాట ధర వెయ్యి రూపాయల వరకు పలుకుతున్న రైతులు నిరాశ నే మిగిల్చాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఏవో నేను వెటర్నరీ సెలవులు వెళ్ళినప్పుడు అప్పుడున్న వ్యవసాయ అధికారులు తప్పిదం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా రైతులకు అవగాహన కల్పించడంలో కూడా వైఫల్యం చెందారని అలాగే మామిడి రైతులకు సరైన సమయంలో అవగాహన కల్పించడంలో జాప్యం చేశారని ఇప్పటికైనా మామిడి రైతులకు నాలుగు సైతం కేజీకి అందిస్తారని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తక్షణమే మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి సమాచారాన్ని తెలియజేయాలని కోరారు చాలామంది ఉన్నత అధికారులు సమావేశానికి గైరహాజరు కావడంతో ఎంపీడీవో మండిపడ్డారు సమావేశానికి అధికారులు రాకపోతే సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఎలా ఇవ్వాలని తెలిపారు రాబోయే రోజులలో ఇలాంటి పరిణామాలను రానీయకుండా జాగ్రత్త పడ్డారని కోరారు ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు పంచాయతీ సెక్రెటరీ సచివాల సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

బండలాగుడు పోటీలలో కర్నూలు విజయం

విశాలాంధ్ర-వీరబల్లి: వీరబల్లి మండలం ఈడిగ పల్లెలో శుక్రవారం పండుగ సందర్భంగా 1400కేజీల బండలాగుడు పోటీలలో కర్నూలుకు చెందిన ఓ రైతు ఎద్దులు మొదటి బహుమతి రెండవ బహుమతి మూడవ బహుమతి కర్నూల్ రైతులు విజయం సాధించారు. ఈ బండలాగుడు పోటీలలో చిత్తూరు నెల్లూరు కర్నూలు తదితర జిల్లాల నుండి కూడా భారీగా బండలాగుడు పోటీలకు ఎద్దులు తీసుకు వచ్చారు. విజయం కర్నూలు రైతులకే దక్కడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు మొదటి బహుమతి 50 వేల రూపాయలు రెండవ బహుమతి 40వేలు మూడవ బహుమతి 30 వేల రూపాయలు దక్కించుకున్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం పుత్తవాళ్ళ పల్లెకు చెందిన కుళాయి రెడ్డి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాత్రి పేర్లకు బకరాజులు చదివింపులు చదివించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు. అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి మహోజ్వల శక్తి

విశాలాంధ్ర-రాయచోటి: స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు యువజన సర్వీసుల శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకల సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి డిఆర్ఓ మధుసూదన్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అరగుండు అర మీసంతో అంబేద్కర్ బుద్ధ సమాజ్ సభ్యుల నిరసన

- నిందితులకు కొమ్ముకాస్తున్న సీఐ కళా వెంకట్రమణ అంటూ ఆరోపణలు
- శాంతి యుత దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు యత్నం
- నిరసన దీక్ష ప్రాంతాన్ని చుట్టుముట్టిన పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మండలం, అంకిశెట్టిపల్లి పంచాయతీలోని బుద్ధుని కొండపై గుర్తు తెలియని దుండగులు బుద్ధుని తల నరకడంతో బుద్ధ సభ్యులు రగిలిపోయారు. గత మూడు రోజులుగా శాంతియుత నిరసన దీక్షను చేపట్టారు. అయినా పోలీసులలో చలనం లేదని శుక్రవారం అర గుండు, అర మీసంతో తమను తాము శిక్షించుకుంటూ వినూత్నరీతిలో శాంతియుత నిరసన దీక్ష చేశారు. అయితే ఈ నిరసన దీక్షకు అనుమతి లేదంటూ పోలీసులు భగ్నం చేసేందుకు ప్రయత్నం చేశారు. సుమారు 30 మందికి పైగా పోలీసులు నిరసన దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. నిరసనను విరమించవలయాలని, అనుమతి లేకుండా చేయడం తగదని వన్ టౌన్ సీఐ ఎరిసావల్లి, టూటౌన్ సిఐ రామచంద్ర, ఎస్సైలు శివారెడ్డి, అన్సర్ భాష, రహీముల్లా తదితరులు బుద్ధిస్టులకు చెప్పారు. అయితే తాము శాంతియుతంగా నిరసన దీక్ష చేపట్టామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించలేదని, రోడ్డు బయటనే తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నామని, తామేమి పరాయి దేశస్తులము కాదని, ఉగ్రవాదులము కామని చెప్పారు. తమకు న్యాయం జరకపోవడంతో తాముకు తామే శిక్షించుకుని అర గుండు, అర మీసం చేసుకొని తమ బాధను విన్నవిస్తున్నామన్నారు. అయినా పోలీసులు దీక్షను భగ్నం చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయగా, బాస్ నేతలు, బుద్ధ సమాజ్ సభ్యులు పోలీసుల వైఖరిని నిరసించారు. పోలీసులు డౌన్.. డౌన్.. అంటూ నినదించారు. దీంతో వెనక్కి తగ్గిన పోలీసులు దీక్ష ముగింపు సమయం వరకు వేచి ఉన్నారు. ఈ సందర్భంగా బుద్ధ సమాజ్ ట్రస్టీ పిటియం శివప్రసాద్ మాట్లాడుతూ తాలూకా సిఐ కళా వెంకట్రమణ బిజెపి, ఆర్ఎస్ఎస్ సభ్యులతో బేరం మాట్లాడుకుని బుద్ధినికొండలో బుద్ధుని తలను నరికించారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాము బుద్ధుని కొండను అష్ట కష్టాలు పడి అభివృద్ధి చేస్తే సంబంధం లేని వివర్పో వద్ద స్టేట్మెంట్ ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. తాము స్పందించని పక్షంలో విఆర్ఓ దగ్గర స్టేట్మెంట్ తీసుకోవాలే తప్ప తాము మూడు రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నా, శాంతియుతంగా తమ బాధను తెలియజేస్తున్నా తాలూకా సిఐ కళా వెంకటరమణ నిందితులతో కుమ్మక్కై తమ స్టేట్మెంట్లను తీసుకోలేదన్నారు. ఇలాంటి వ్యక్తి విచారణ అధికారిగా ఉంటే ఎలా న్యాయం జరుగుతుందో చెప్పాలన్నారు. కావున వెంటనే ఈ విషయంపై సిఐని విచారణ అధికారిగా తప్పించి మరో అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. అమరావతి కేంద్రంగా రాజధానిని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం జోక్యం చేసుకొని బుద్ధిని తల నరికిన వారిని వెంటనే అరెస్టు చేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రంలో, దేశంలోని బుద్దిస్ట్, ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్ర రాజధాని అమరావతిలో నిరసన గళాన్ని వినిపిస్తామని హెచ్చరించారు. అంతవరకు తీసుకురావద్దని పోలీసులకు హితవు పలికారు. బుద్ధ సమాజ్ సభ్యులు చేపట్టిన ఈ నిరసన దీక్షకు బహుజన సేన అధ్యక్షుడు శ్రీచందు, గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కోనేటి దివాకర్, మరో గిరిజన సంఘం అధ్యక్షుడు ఆవుల మల్లికార్జున, కర్ణాటక లోని బుద్దిస్ట్ సంఘాలు సంఘీభావం ప్రకటించి, నిరసన దీక్షల్లో పాల్గొన్నారు. ఈ నిరసన దీక్షల్లో బాస్ నేతలు ముత్యాల మోహన్, చాట్ల బయన్న, తలారి కృష్ణ, రవిశంకర్, రెడ్డిప్రసాద్, గంగాధర్, పీర్ సాబ్, తెట్టు శ్రీనివాసులు, నీరుగట్టు రమణ తదితరులు పాల్గొన్నారు.

టీపీఓ లేక ఇక్కట్లు- పేరుకుపోతున్న పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం అధికారి (టీపీఓ) సెలవుల్లో ఉంటున్న నేపథ్యంలో ప్రజలకు సంబంధించిన అనేక పనులు పేరుకుపోయాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడు నెలల క్రితం విజయవాడ కార్పొరేషన్నుండి బదిలీపై టీపీఓగా ఇక్కడికి వచ్చిన వీఎం వెంకటరమణరమణారెడ్డి వెంటనే ఓ రెండు మాసాలు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం గమనార్హం. ఈ మధ్యకాలంలో రెండు నెలల నుండి తరచూ సెలవులు పొడిగించుకుంటూ విధులకు రాని కారణంగా ప్రజలకు సంబంధించిన గృహ నిర్మాణాలకు అనుమతులు, అక్రమ లే అవుట్లను అడ్డుకొనే ప్రక్రియ, ఆక్రమణల తొలగింపు వంటి ప్రధాన అంశాలు అపరిష్కృతంగా నిలిచిపోయాయి. సదరు అధికారి సెలవులను పొడిగించుకుంటూ వెళుతున్న కారణంగా నూతన టీపీఓ నియామకం జరగడం లేదని ఉద్యోగవర్గాలు అంటున్నాయి. పురపాలిక ఉన్నతాధికారులు స్పందించి ఎర్రగుంట్ల పుర ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

గ్యాంగ్‌వర్క్‌తో పూడిక తొలగింపు

సమస్యల పరిష్కారానికి చర్యలు: కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మురుగుకాలువల్లో పూడికలను గ్యాంగ్‌వర్క్‌తో తొలగించాలని మున్సిపల్ కమీషనర్ శేషఫణి శానిటేషన్ అధికారులు,సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కమీషనర్ పురపాలిక పరిధిలోని సుందరయ్య నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమై మాటామంతీ కలిపారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు పలు సమస్యలను శేషఫణి దృష్టికి తెచ్చారు.వెలగని వీధి దీపాలను సరిచేస్తామని పారిశుధ్యం పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కమీషనర్ హామీ ఇవ్వడంతో పాటు వెంటనే చర్యలకు ఉపక్రమించారు. ఇళ్ల వద్ద మట్టితో పూడిపోయిన కాలువలు శేషఫణికి దర్శనమిచ్చాయి. వెంటనే తొలగించాలని కమీషనర్ సదరు గృహ యజమానులకు సూచించారు. మట్టిని తొలగించని పక్షంలో చట్టపర చర్యలుతీసుకుంటామని శేషఫణి హెచ్చరించారు. కమీషనర్ వెంట సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, వార్డుకు చెందిన కూటమి నాయకులు తుంగా మోహన్ తదితరులు ఉన్నారు.

డెంగ్యూ నివారణపై ర్యాలీ

విశాలాంధ్ర - బద్వేలు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రము గోపవరం పరిధిలో టి. నరసింహా రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఈ నెలలో జరుగుతున్న డెంగ్యూ మసోత్స వము గురించి, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలు గురించి, దోమ కాటు వల్ల, కలుగు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, పచ్చ జ్వరం, మొదలగు జ్వరాలు రాకుండా, ఉండాలంటే,ప్రజల అందరి భాగస్వామ్యంతో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించ గలమని తెలియచేసారు శుక్రవారం శుక్రవారం,విద్యార్థులుచే జాతీయ కీటక జానీత వ్యాధులపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం, ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంభం పాటిస్తే, దోమలను, అదుపు చేయవచ్చు అని తెలిపారు. ప్రతి వక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి,మురళి కృష్ణా , గౌస్ బాషా,ఫార్మసీ ఆఫీసర్, రాజు, ల్యాబ్ టెక్నీషియన్, గణేష్, హెల్తసూపెర్వైసర్, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

ఆయిల్ బాల్స్ విడుదల

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఎర్రగుడి పల్లె ప్రాంతంలోని నీటి కుంటలో ఆయిల్ బాల్స్ ను శుక్రవారం విడుదల చేశారు. జాతీయ డెంగ్యూ మాస ఉత్సవం, ఫ్రైడే ఫ్రైడే సందర్భంగా దోమ కాటు వల్ల సంభవించే వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఆయిల్ బాల్స్ ను తయారు చేశామన్నారు. ప్రజలు కూడా వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా చెత్తాచెదారం మురికి కాలువల్లో వేయకుండా సహకరించాలని సిద్దయ్య కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్, నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేలు అపహరణ

విశాలాంధ్ర-వేంపల్లి: పార్కింగ్ చేసిన స్కూటీ నుంచి రూ.10వేలు అపహరణకు గురైన సంఘటన శుక్రవారం వేంపల్లెలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు వివరాలిలావున్నాయి. వేంపల్లి మండలం కుప్పాలపల్లికి చెందిన భాస్కర్‌రావు స్థానిక ఉర్దూ పాఠశాలలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఎస్‌బిఐకి వెళ్లి రూ.10వేలు డ్రా చేసుకుని ఆ మొత్తాన్ని స్కూటీ డిక్కిలో భద్రపరచాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పులివెందులకు వెళ్లే రోడ్డులోని ముత్తూట్ ఫైనాన్స్ వద్ద పార్కింగ్ చేసి అటు తర్వాత సూపర్ మార్కెట్‌లోకి వెళ్లాడు. మార్కెట్ నుంచి తిరిగి వచ్చి స్కూటీ డిక్కీలో డబ్బును చూసుకోగా మొత్తం కనిపించలేదు. తన డబ్బు ఎవరో తస్కరించారని బాధితుడు భాస్కర్‌రావు ఈ సందర్భంగా వెల్లడించారు.

అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు:ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లె: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమ శుక్రవారం మదనపల్లి గ్రామీణ మండలం కోళ్ళ బైలు పంచాయతీలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెదేపా రాష్ట్ర పరిశీలకు గురుమూర్తి, చలపతి నాయుడు, సురేందర్ రాజు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలుగుదేశం నాయకులు శ్రీనివాసుల నాయుడు, రెడ్డి రాయల్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు, ఇంటింటా ప్రజలను పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు, తల్లికి వందనం, దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పొందిన మహిళలు ఆనందంతో హారతులు పడుతూ తెలుగుదేశం నేతలకు ఘన స్వాగతం పలికారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే షాజహాన్ భాష,పార్టీ పరిశీలకులు స్థానిక మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు, జై చంద్రబాబు, జై తెలుగుదేశం నినాదాలతో కాలనీ రోడ్లు ఒరెత్తయి, ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో 99 శాతం నాయకులు ఆర్థికంగా స్థిరపడ్డారు గాని రాష్ట్ర ప్రజలు మాత్రం తీవ్రంగా నష్టపోయారని అన్నారు, వైసీపీ నాయకులకు అభివృద్ధి అంటే ఏంటో తెలియదని, దోచుకోవడం దాచుకోవడం కోసం అధికారంలోకి వచ్చి దోచుకున్న డబ్బులతో విదేశాలకు పారిపోతున్నారని విమర్శించారు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు... రాష్ట్రవ్యాప్తంగా బ్రష్టు పట్టిన రోడ్లు పూడ్చేందుకే వేల కోట్లు రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసిందని, పరదాలు చాటున తిరిగిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రానికి రాజధాని లేదన్న విషయం కనపడలేదని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, మల్లికార్జున నాయుడు, డాన్స్ రెడ్డి, ఎర్రబెల్లి వెంకటరమణరెడ్డి, కోన భాస్కర్, ఆర్ఎస్ షంషేర్, బెల్లే రెడ్డి ప్రసాద్, రఘుపతి నాయుడు, చెల్లా, జివి నాయుడు, మాజీ కౌన్సిలర్ కప్పల శ్రీరాములు, బాబు నాయుడు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు జాన్ బాబు, అంజి, బాలమాలి శేఖర్, బద్రి, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర-వేంపల్లి: స్వర్గీయ అల్లూరి సీతారామరాజు విప్లవ జ్యోతియని, స్వర్గీయ కొణిజేటి రోశయ్య రాజకీయ భీష్మా చార్యుడని రాజ్య సభ మాజీ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి శ్లాఘించారు. శుక్రవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి సీతారామ రాజు 128 వ జయంతిని,కొణిజేటి రోశయ్య 92 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తులసి రెడ్డి మాట్లాడుతూ విశాఖ మన్యం ప్రాంతంలో గిరిజనుపై ఆంగ్లేయుల ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక,ధన,మన,ప్రాణ దోపిడీకి వ్యతిరే కంగా అల్లూరి సాయుధ పోరాటం చేశారన్నారు.ఈ పోరాటంలో 27 సంవత్సరాల పిన్న వయసులో ఆంగ్లేయుల తుపాకుల తూటాలకు బలై అమరజీవి అయ్యాడని అన్నారు. కార్యక్రమంలో పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,ఉత్తన్న,బద్రి నాథ్, వేమయ్య,సాయి,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి అధికారులు కృషి చెయాలి

ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -నందలూరు: మండల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చెయ్యాలని మండల అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో రాధాకృష్ణన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధి కొరకు ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మోహన్, వైస్ ఎంపీపీలు తుమ్మల భావన శ్రీధర్ ,నాయన పల్లి అనుదీప్, ఎంపీటీసీలు సోమిశెట్టి సునీత, కసిరెడ్డి రమేష్ రెడ్డి, పునగాని వెంకటసుబ్బమ్మ, సుభాన్ భాష, స్రవంతి, మోదుగుల సుబ్బమ్మ, సర్పంచులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ.150కే లింగనిర్ధారిత పశువీర్యం

ఇప్పటి వరకు 70 పశువులకు ఇంజక్షన్లు

అందుబాటులో డోసులు-పశుసంవర్ధకశాఖ ఏడీ మునెయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మేలుజాతి పెయ్యదూడల ఉత్పత్తికి ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చింది. పశుసంపదను గణనీయంగా వృద్ధి చేయడం, పాల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా లింగ నిర్ధారిత వీర్యం ఇంజక్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. గేదెలు, ఆవులకు పెయ్య దూడలు మాత్రమే పుట్టేలా చేయడమే దీని ఉద్దేశ్యం. రైతులకు కేవలం రూ.150కే ప్రభుత్వం లింగ నిర్ధారిత వీర్యాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా పశుసంవర్ధకశాఖ ఏడీ మునెయ్య విశాలాంధ్రకు తెలిపిన వివరాలు...గతంలో సాధారణ వీర్యం వల్ల మగ, ఆడ దూడలు దాదాపు సమాన సంఖ్యలో పుట్టేవి. లింగ నిర్ధారిత వీర్యాన్ని ఇంజక్షన్ల ద్వారా ఎక్కిస్తే 90శాతం పెయ్య దూడలు పుట్టేందుకు అవకాశం ఉంటుంది. పెయ్య దూడ పెరిగి మూడున్నరేళ్లకు గర్భం దాల్చే నాటికి దాని విలువ రూ.లక్షకు చేరుతుంది. అప్పటి నుంచి ఏటా ఒక్కో పెయ్య దూడను ఈనుతుంది. పాల ఉత్పత్తి పెరుగుతుంది. గుజరాత్‌లోని ఎన్‌డీడీబీ సహకారంతో లింగ నిర్ధారిత వీర్యాన్ని అభివృద్ధి చేశారు. ఒక్కో డోసుకు రూ.300 వరకు ఖర్చవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతులకు తక్కువ ధరకే లింగ నిర్ధారిత వీర్యం అందించాలని నిర్ణయించారు. రూ.150 సబ్సిడీ పోగా మిగిలింది రైతులు చెల్లించాలి. యర్రగుంట్ల, వీరపునాయునిపల్లె మండలాల పరిధిలోని నాలుగు ప్రధాన పశు వైద్యశాలలు, నాలుగు గ్రామీణ పశువైద్యశాలల పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 270 పశువులకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 70 పశువులకు వీర్యాన్ని ఇంజక్షన్ల ద్వారా ఎక్కించడం జరిగింది. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని 9326 కృత్రిమ గర్భధారణ కేంద్రాల్లో లింగ నిర్ధారిత వీర్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ప్రస్తుతం 1.50 లక్షల డోసులు సిద్ధంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి నాటికి మరో 10లక్షల డోసులు అందుబాటులో ఉంచుతామని పశు గణాభివృద్ధి సంస్థ పేర్కొంది.

బ్రూణ హత్యలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పులివెందుల: బ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపమాస మీడియా అధికారి దేవిరెడ్డి రమణమ్మ పేర్కొన్నారు. స్థానిక డాక్టర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో శుక్రవారం ప్రిన్సిపల్ ఉషారాణి ఆధ్వర్యంలో లింగ వివక్షత నిర్మూలన కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ ఆరు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలలో జిల్లాలో ఆడపిల్లల శాతం తక్కువగా ఉందన్నారు. ఇది సమాజమని సమాజంలో అసమానతలకు కారణం అవుతుందన్నారు. అలాగే అసాంఘిక కార్యక్రమాలకు ప్రేరణ అవుతుందని తెలిపారు. బ్రూణ హత్యలు చట్టదీత్యా నేరమని ఇటువంటి ఆకృత్యాలకు పాల్పడిన గర్భస్థ పూర్వ లింగ నిర్ధారణ ప్రక్రియ వ్యతిరేక చట్టం 1994 ప్రకారం శిక్షార్హులు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, మంజుల పాల్గొన్నారు.

16వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

సమస్యలపై వెంటనే స్పందించిన రితేష్ రెడ్డి

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ పట్టణంలోని సుమిత్ర నగర్ 16వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలోని 16 వ వార్డ్ సుమిత్రానగర్లో బద్వేల్ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకునీ అధికారులతో సంప్రదించి వెంటనే పరిష్కరించాలని అన్నారు ప్రభుత్వం నుండి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఇంటివారిని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ అధ్యక్షుడువెంగలిరెడ్డి. టీడీపీ నాయకులు లకిడి విజయ్ భాస్కర్, శివయ్యస్వామి మస్తాన్ బాబు బలిజ సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య సింగంశెట్టి రమణ, రామయ్య స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్‌లో రియల్ టైమ్ సిస్టమ్స్‌పై స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు గల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజ నీరింగ్ విభాగం వారు మరియు మిట్స్ ఐఈఈ ఈ స్టూడెంట్ చాప్టర్‌తో కలిసి బ్లాక్‌బెర్రీ లిమిటెడ్ అభివృద్ధి చేసిన కమర్షియల్ రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ అయిన ఖ్యూ యెన్ ఎక్స్ ఆధారిత ఎంబెడెడ్ రియల్ టైమ్ సిస్టమ్స్ పై స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. మిట్స్ పార్శ్యాంశాల్లో ఖ్యూ యెన్ ఎక్స్ ఆధారిత ఎంబెడెడ్ రియల్ టైమ్ ఆపరేటింగ్ స్ట్రీమ్ లను అమలు చేయడానికి కళాశాల పై స్వీర్ టెక్నాలజీస్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో స్వీర్ టెక్నాలజీస్ సీఈఓ శ్రీనివాస్ రాజు, ఖ్యూ యెన్ ఎక్స్ ఎవీవేర్ డైరెక్టర్ దశరథ్ ఏం మరియు స్వీర్ టెక్నాలజీస్ సిస్టమ్స్ అనలిస్ట్ మధుసుధన్ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమం లో ముందుగా శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ ఎంబెడెడ్ సిస్టమ్స్ ప్రపంచంలో, రియల్-టైమ్ పనితీరు, భద్రత, విశ్వసనీయత మరియు మాడ్యులారిటీ చాలా ముఖ్యమైనవి అని అన్నారు. సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ అభివృద్ధి చేసిన రియల్-టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ ఆటోమోటివ్, మెడికల్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఏరోస్పేస్ మరియు కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమలలో ఎంబెడెడ్ అప్లికేషన్ల కోసం విస్తృతంగా స్వీకరించబడిన ప్లాట్‌ఫామ్ అని అన్నారు. ఎంబెడెడ్ రియల్-టైమ్ సిస్టమ్‌లను అభివృద్ధి చేయడానికిను ప్రాధాన్యత ఎంపికగా చేసే ముఖ్య ప్రయోజనాలు క్రింద ఇవ్వబడ్డాయి అని అన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రామనాథన్ కో ఆర్డినేటర్ డాక్టర్ సి. కుమార్ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకే ఎంపీ ఆనందన్ అంకితం

విశాలాంధ్ర-మదనపల్లె : సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎంపీ ఆనందన్ అని పలువురు కితాబిచ్చారు. శుక్రవారం చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితారాణి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అనే మహావృక్షాన్ని స్థాపించిన ఎంపీ ఆనందన్ మానవతా దృక్పథంతో, మంచి ఆలోచనతో, వెలుగుతే.. ఆచరణి.. వెలిగించు అనే నినాదంతో 2002లో సంస్థను స్థాపించి గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, వైద్యం, ఆరోగ్యం పర్యావరణ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణచరణ్, ట్రెజర్ పట్నం గిరిజమ్మాల్, ఉపాధ్యాయుల బృందం ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తు అంగ్ల మాధ్యమ పాఠశాల సిబ్బంది, పిల్లలు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతల హామీలకు ష్యూరిటీ లేదు:వైసిపి

విశాలాంధ్ర-రాయచోటి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారని వైఎస్ఆర్ సిపి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టోపై నియోజకవర్గ స్థాయి సమీక్ష సమా వేశం ఘనంగా జరిగింది. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, నియోజక వర్గంలోని అన్ని మండలాలపార్టీ కన్వీనర్లు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వ్యాప్తంగా కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే శ్రీ సౌమ్య నాథుడు

నిత్యం భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం - నేటి నుండి 14 వరకు సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలు
11న శ్రీదేవి భూదేవి సమేత సౌమ్య నాథుని కళ్యాణం -భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న టిటిడి అధికారులు

విశాలాంధ్ర-నందలూరు: ప్రాచీన ఆలయాలకు పుట్టినిల్లు అయిన జిల్లాలో అత్యంత ప్రాశస్త్యం పొందిన ఆలయాల్లో శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం ఒకటని చెప్పవచ్చు. నందలూరు మండలం బహుదా నది తీరాన నారదముని వర్యులచే సౌమ్యనాథ స్వామి ఆలయంలో విగ్రహం ప్రతిష్ఠించబడినట్లు చరిత్ర చెబుతోంది. నందలూరు లో వెలసిన ఈ ఆలయం చోళుల శిల్ప కళా నైపుణ్యానికి ప్రతీకగా చెప్పవచ్చు.

జూలై 5 నుండి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర నందలూరుబీ జిల్లాలో అత్యంత ప్రాశస్త్యం పొందిన ఆలయాలలో ఒకటైన సౌమ్యనాథ స్వామి ఆలయంలో జులై 4వ తేదీ శనివారం నుండి అంకురార్పణతో మొదలై 5 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు 10 రోజుల పాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. 5 న ఉదయం ధ్వజారోహణం ,రాత్రి యాలి వాహనం, 6 న ఉదయం పల్లకి సేవ ,రాత్రి హంస వాహనం, 7 న ఉదయం పల్లకి సేవ ,రాత్రి సింహవాహనం, 8 న ఉదయం పల్లకి సేవ, రాత్రి హనుమంతు వాహనం, 9 న ఉదయం శేష వాహనం, రాత్రి గరుడ వాహనం, 10 న ఉదయం సూర్య ప్రభ ,రాత్రి చంద్రప్రభ వాహనం, 11న ఉదయం కల్యాణోత్సవం ,రాత్రి గజవాహనం, 12 న ఉదయం రథోత్సవం ,రాత్రి అశ్వ వాహనం, 13న ఉదయం చక్రస్నానం ,రాత్రి ధ్వజారో హణంతో, 14 న పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తాం

బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా అన్ని చర్యలు చేపట్టాం. వైఎస్ఆర్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో రానున్నారు అందుకు తగ్గట్టుగా టీటీడీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

నేడు వేంపల్లిలో అసంపూర్తి పనుల పరిశీలన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలో అస్తవ్యస్తంగా అసంపూర్తిగా ఉన్న పనులను శనివారం పరిశీలించనున్నట్లు ఆపార్టీ సీనియర్ నేత ఉత్పన్న తెలిపారు. ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా వేంపల్లి పంచాయతీ పరిధిలో కడప - వేంపల్లి - పులివెందుల రోడ్డు, కడప - వేంపల్లి - రాయ చోటి రోడ్డు, పట్టణమంతా భూగర్భ డ్రైనేజ్ 4 సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా,అసంపూర్తిగా ఉంటూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగ జేస్తున్న విషయం ప్రజలకు తెలుసున్నారు. ప్రజల నుండి వత్తిడి లేక దశాబ్దాలైనా పూర్తి అయ్యేటట్లు కనిపించ లేదన్నారు. ప్రభుత్వం మీద,అధికారుల మీద వత్తిడి తెచ్చి పనులు పూర్తి చేయించాలన్న ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు వేంపల్లి అడ్డ రోడ్డు వద్ద నుండి పనుల పరిశీలనా కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు. కార్యక్రమంలో రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, పులివెందుల నియోజక వర్గం లోని వివిధ మండల శాఖల అధ్యక్షులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొంటారని, ఇందుకు ఆయా ప్రాంతాల ప్రజలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

అహోబిలాపురంలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని అహోబిల పురంలో శుక్రవారం సూపర్‌పరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి కూటమి సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ఆ ప్రాంతంలో సమస్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయన్నారు. ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్ల ప్రజలు కృతజ్ఞతా భావంతో ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

మానవత్వం చాటుకున్న నారాయణ స్కూల్ అధినేత

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం తాళ్లపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివానందరెడ్డికి 50 వేలు ఆర్థిక సాయం నారా యణ స్కూల్ కరస్పాం డెంట్ కొట్టే.నారాయణరెడ్డి అందజేసి తన గొప్ప తనాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి వేంపల్లి మండలం తాళ్లపల్లి సమీపంలో గుర్తుతెలి యని వాహనం ఢీకొని బాసం గంగరాజు మృతి చెందగా బైక్ పై ఉన్న మరో వ్యక్తి శివానందరెడ్డి కి తీవ్ర గాయాలు కావడంతో కడపలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసు కున్న నారాయణరెడ్డి మంచి మనసుతో స్పందించి శివానందరెడ్డి తల్లి రవణమ్మను పిలిపించి తన కుమారుని వైద్యం ఖర్చులకు తనవంతుగా రూ.50వేల నగదును అందించారు. వేంపల్లి లో ఉన్న నారాయణ పాఠశాల యాజమా న్యంతో పాటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయ స్పందించి ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల పట్టణంలోని పలువురు ప్రజలు మేధావులు వారిని వారి సిబ్బందిని అభినందిస్తున్నారు.

విద్యుత్ రంగంను ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర- రాయచోటి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలనీ జూలై 9 జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వి రమణ పిలుపు నిచ్చారు.గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సమ్మె గోడ పత్రాలను విద్యుత్ కార్మికులతో కలసి విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని పని భారం తగ్గించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు.అనంతరం జులై 9 న అఖిల భారత సార్వత్రిక సమ్మె సంబంధించిన సంచిక విడుదల చేసి విద్యుత్ కార్మికులకు పంపిణీ చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిస్కమ్ అధ్యక్షులు కే. సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ జూనియర్ లైన్ మెన్ గ్రేడ్ 2 లను విద్యుత్ సంస్థ లో విలీనం చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని ఈ కార్యకార్యక్రమంలో డివిజన్ నాయకులు గజేంద్ర నాయుడు,మహబూబ్ భాష,కార్మికులు తిమ్మారెడ్డి, రమణ, రాజు పాల్గొన్నారు.

ధైర్యశాలి మన అల్లూరి



విశాలాంధ్ర-పులివెందుల: బ్రిటిష్ దొరలపై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి మన అల్లూరి సీతారామరాజు అని ఆహార జ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ పేర్కొన్నారు. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాధవ మాట్లాడుతూ ఆ రోజుల్లో ఏజెన్సీ ప్రాంతాలలోని ప్రజలు బ్రిటిష్ పాలకుల చేతిలో అనేక దురాగతాలకు దోపిడీలకు అన్యాయాలకు గురయ్యారన్నారు. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేదని తెలిపారు. దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అల్లూరి సీతారామరాజు అండగా నిలిచి పోరాటం చేశారన్నారు. అలాగే భారత దేశ స్వాతంత్ర్యం కోసం కూడా చేసిన అల్లూరి సీతారామరాజు పోరాటపటిమను ఆయన విశదీకరించారు. కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, ఇంజనీర్ శ్రీకాంత్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాష, మాధవి, కె సుబ్బారెడ్డి, ఎస్ వి సుబ్బారెడ్డి, పిడి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడలు, వ్యాయావ విభాగంలో కన్సల్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.రఘునాథ రెడ్డికి రాయలసీమ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. రాయలసీమ విశ్వవిద్యాలయం నుంచి క్రీడలు, వ్యాయామ విభాగంలో ఏ స్టడి ఆన్ స్పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫెసిలిటీస్ ఇన్ సెలెక్టెడ్ నాన్ ప్రొఫెషనల్ కాలేజెస్ ఆఫ్ యోగివేమన విశ్వవిద్యాలయం అను అంశంపై డాక్టర్ ఎస్.గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశోధణ చేసినందుకు డాక్టరేట్ పట్టా వచ్చింది. ఈ సందర్భంగా వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి, తదితర విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

యువతకు ఆదర్శనీయం.. అల్లూరి సీతారామరాజు

- ఇచ్చార్జీ డీఆర్వో వెంకటపతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయమని.. ఇచ్చార్జీ డీఆర్వో వెంకటపతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ హాలులో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి కార్యక్రమానికి ఇచ్చార్జీ డీఆర్వో వెంకటపతి ముఖ్యఅతిథిగా హాజరై అధికారులతో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇచ్చార్జ్ డీఆర్వో వెంకటపతి మాట్లాడుతూ నేటి సమాజానికి అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, బీసీ సంక్షేమ శాఖ డిడి అంజన,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పద్మజ, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, టూరిజం మేనేజర్ రామ్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రితీష్‌రెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అట్లూరు: మొహరం పండగ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలోని ముస్లిం లకు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ యువ నాయకుడు రితిష్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ లు శుభాకాంక్షలు తెలిపారు. "మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ పవిత్ర మాసాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని.. మొహరం సందర్భంగా మానవతావాదానికి పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నాను " అంటూ నియోజకవర్గ ప్రజలకు తెలుపుతున్నాను అని రితిష్ రెడ్డి, విజయమ్మలు అన్నారు.

గ్రామ స్థాయి వరకు జన్ సురక్ష స్కీములను తీసుకువెళ్లండి

- సెప్టెంబర్ 30 వరకు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహణ
- బ్యాంక్ అధికారులు, డిఆర్డిఏ, మెప్మా, డ్వామా శాఖలతో సమన్వయం చేసుకొని వెళ్లండి
- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలను గ్రామ స్థాయి వరకు తీసుకొని వెళ్లి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఇందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని ఈ అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఎల్‌డిఎంను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జన్ సురక్ష పథకాలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఈనెల ఒకటి నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ సురక్ష పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఇందుకు తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఎల్‌డిఎంను ఆదేశించారు. ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఖాతాలు లేని కుటుంబాలను గుర్తించి, వారిచే బ్యాంకు ఖాతాలను తెరిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ను జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించడంలో సంబంధిత శాఖలైన డిఆర్డిఏ, మెప్మా, డ్వామా శాఖలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఈ సమావేశాల నిర్వహణకు సంబంధించిన విషయాన్ని ముందుగా ప్రజలకు తెలియజేయాలన్నారు. బ్యాంకులకు సంబంధించిన సమస్యలు ఉన్నవారితో పాటు బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు ఆసక్తి ఉన్నవారు అందరూ హాజరవుతారని తెలిపారు. ఈ కేవైసీ చేయనివారిని గుర్తించి ఈ కేవైసీ అప్డేషన్ ప్రక్రియను వేగంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్ సురక్షా పథకాల గురించే కాకుండా ఆర్థిక అక్షరాస్యత పై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రస్తుత పరిస్థితులలో సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించడం కూడా ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో డిఆర్డిఏ, అర్బన్ పరిధిలో మెప్మా శాఖల ద్వారా ఎస్‌హెచ్‌జి మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు అవకాశం ఉందన్నారు.డ్వామా ద్వారా ఉపాధి కూలీలకు బ్యాంకు ఖాతాలు తెరవడం చేయాలన్నారు. పెన్షన్ ఖాతాలను బ్యాంకు ఖాతాలు తెరవడం చేయవచ్చునన్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధవారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో భాగంగా జులై 23, 30, ఆగస్టు 6 తేదీలలో ప్రతి గ్రామస్థాయిలో సమావేశాల నిర్వహణ చేపట్టాలన్నారు. రెండవ విడత మూడవ విడతలో చేసే కార్యక్రమాలలో మొదటి విడతలో జిపి లలో లోటుపాట్లను సరిదిద్దుకొని పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలో కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎల్డీఎం జనార్ధన, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు చంద్ర నాయక్, రవి చంద్ర బాబు,ఆర్ ఎం యూనియన్ బ్యాంక్ లక్ష్మీ తులసి, నాబార్డ్ డిడిఎం విజయ విహారి, ఆర్ఎం ఎస్‌బిఐ కృష్ణ కిషోర్, వివిధ బ్యాంకు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన మాజీ చైర్మన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: తెలుగు జాతి పౌరుష ప్రతాపాలను విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రపంచానికి చాటి చెప్పారని తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగరాజు రవికుమార్ రాజు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టి మానవత్వాన్ని చాటుకున్నారు.